క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బీబీనగర్: మండలంలోని కొండమడుగు, జమీలాపేట, నెమురగొముల, జియాపల్లి, రాయరావుపేట, మహాదేవ్‌పురం గ్రామాల్లో ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సుగుణ శనివారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

'ప్రజల ఆదరాభిమానాలతో కేసీఆరే మళ్లీ సీఎం'

యాదగిరిగుట్ట: ప్రజల ఆదరాభిమానాలతో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ సీఎం కాబోతున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ఆయన నివాసంలో శనివారం రాజాపేట మండలం పాముకుంటకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ గొడుగు బాలయ్య, హమాలీ సంఘం అధ్యక్షుడు నాయిని మైసయ్య, సీనియర్ నాయకుడు గొడుగు పెద్ద బాలయ్యలతో పాటు సుమారు 200 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రాజాపేట మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, రాష్ట్ర రజక సంఘం ఉపాధ్యక్షుడు తిరుమలేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకళ్ల ఉపేందర్, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి, ప్రవీణ్, సంతోష్‌గౌడ్, జస్వంత్, కరీం పాషా, వీరస్వామి తదితరులున్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మి అమలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి: అర్హులందరికీ గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. ఈమేరకు భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో శనివారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సూరిబాబు, సతీష్, యాదగిరి, జంగయ్య తదితరులున్నారు.

అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి

భువనగిరి: మండలంలోని హన్మాపురం గ్రామంలో చర్చి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీఓ నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం హిందూ సంఘాల ప్రతినిధి బూర్గు మణికంఠ గౌడ్ మాట్లాడారు. గ్రామంలోని సర్వే నంబర్ 49 రెసిడెన్షియల్ వెంచర్‌లో సుమారు 800 గజాల స్థలంలో అనుమతులు లేకుండా హైదరాబాద్‌కు చెందిన చర్చి సంస్థ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామంలో క్రైస్తవులు లేనప్పటికీ కొంత మందిని మత మార్పిడీ చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆంజనేయులు, మల్లికార్జున్, నరేష్, వెంకటేష్, జ్ఞానేశ్వర్ ఉన్నారు.

'హామీల అమలులో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలం'

సంస్థాన్ నారాయణపురం: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ ఆరోపించారు. శనివారం సంస్థాన్ నారాయణపురంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ హామీలు, వైఫల్యాలకు నిరసనగా టీడీపీ ఆధ్వర్యంలో ఈనెల 4న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి అవ్వారి సుబ్బారావు, కొలను వేణుగోపాల్‌రెడ్డి, ముత్యాల విజయ్‌కుమార్, వలిగొండ మాధవ్, బొల్లెపల్లి భగవంతు, నర్సింహ ఉన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు సాగించాలి

యాదగిరిగుట్ట రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నరసింహులు అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో వారు నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వాల పనితీరుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బీమగాని రాములు, మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, కాలె స్వామి, జోగు యాదగిరి, వెంకటేష్, శంకర్, శ్రీనివాస్, చిన్న స్వామి, భిక్షపతి, భాస్కర్ తదితరులున్నారు.

పద్మశాలీ బహిరంగ సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మోత్కూరు: పద్మశాలీల రాజకీయ వాటా కోసం ఆదివారం హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పద్మశాలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, ఉపాధ్యక్షుడు కూరపాటి రాములు కోరారు. శనివారం మోత్కూరులో సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, యాదగిరి, రాములు, లక్ష్మి, రమేష్, గోపయ్య పాల్గొన్నారు.

ఓబీసీ జిల్లా జనరల్ సెక్రటరీగా ఉప్పలయ్య

ఆలేరురూరల్: కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా జనరల్ సెక్రెటరీగా వల్లపు ఉప్పలయ్య నియమితులయ్యారు. శనివారం ఆలేరులో కాంగ్రెస్ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గోద రాహుల్‌గౌడ్ ఆయనకు నియామకపత్రం అందజేశారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

భువనగిరి: భువనగిరిలో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. కాంగ్రెస్ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో స్థానిక కిసాన్‌నగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నియోజకవర్గ నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, సీనియర్ నాయకులు వల్లందాసు ఆదినారాయణ, పిట్టల బాలరాజు, మహేందర్, మహేష్, విఠల్ వెంకటేష్, నానం కృష్ణ, చుక్క స్వామి, రజిత, గులాం రసూల్, శ్రీనివాస్, వెంకటేశం పాల్గొన్నారు. అదేవిధంగా కిసాన్‌నగర్‌లో నాయకులు రామాంజనేయులు, పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, శ్రీనివాస్, ఎలిమినేటి కృష్ణారెడ్డి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

పట్టణ కమిటీ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దోనకొండ రాములు, కూర వెంకటేశం, సేవాదళ్ జిల్లా చైర్మన్ పిట్టల బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ మజహర్, ఎండీ తాహెర్, పసుపులేటి సంతోష్, గంగభవానీ, సలావుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో..

భువనగిరిలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ అతహర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మొలుగు రాములు, పట్టణ అధ్యక్షుడు సాయినివాస్, నాయకులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం బొమ్మలరామారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రంగాపూర్‌లో వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్, సాయినాథ్, శ్రీను, యాదగిరి, శంకర్, రాములు, భిక్షపతి, నరేష్, సాయి కుమార్ పాల్గొన్నారు.


భువనగిరి: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో శనివారం ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పైళ్ల నర్సిరెడ్డి, కొప్పుల కరుణాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి కిరణ్, నిమ్మల శ్రీనివాస్ యాదవ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సమీర్, జంగ సోమరాజు, గుండు రాజేష్, బండ యాదగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: దివంగత నేత వైఎస్సార్‌ను కార్యకర్తలు ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆపార్టీ జిల్లా నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, పంజాల రామాంజనేయులుగౌడ్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బీబీనగర్ మండలంలోని గూడూరు టోల్‌ప్లాజా వద్ద ఆయన విగ్రహానికి వారు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, సత్తిరెడ్డి, అచ్చయ్యగౌడ్, బస్వయ్య, బాలకృష్ణ, వెంకటేష్, నిఖిల్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వాసుదేవ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం ఆలేరులోని కాంగ్రెస్ భవన్‌లో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎల్ఓ ఇన్‌చార్జి సత్యరెడ్డి, జెడ్పీటీసీ నగేష్, ఎంపీ ఎజాజ్, కొండ్రా వెంకటేశ్వర్లు, సాగర్ రెడ్డి, కలకుంట్ల లోకేష్, మల్లెల శ్రీకాంత్, జహంగీర్, పర్రె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జన్నాయికోడె నగేష్ నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, నోముల వెంకట్‌రెడ్డి, పోతగాని మల్లేశం గౌడ్, ఎద్దు వెంకటేశ్వర్లు, కానుకుంట్ల యాదగిరి పాల్గొన్నారు.

రామన్నపేట: రామన్నపేట మండలంలోని వెల్లంకిలో శనివారం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పున్న నారసింహ, ఎండీ జమీరొద్దీన్, సాల్వేరు అశోక్, దొమ్మాటి లింగారెడ్డి, మిర్యాల నరేష్, గుంటోజు మధు, నిమ్మల మధు, కర్రె సతీష్, సాగర్ల సైదులు, పూస్కూరి నవీన్, బట్టి క్రిష్ణమూర్తి, ఎజాజ్, శంకర్, స్వామి, లింగస్వామి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా సంస్థాన్‌నారాయణపురంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, బద్దుల శ్రీధర్, రాసమళ్ల యాదయ్య, అక్బర్‌అలీ, సత్తయ్య, అంజయ్య, నాను, లక్ష్మయ్య, మారయ్య ఉన్నారు.

భువనగిరి (వలిగొండ): వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో వాకిటి పద్మాఅనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, వెలిమినేటి సురేష్, పలుసం సతీష్, పబ్బు శ్రీనివాస్, గుండు దానయ్య, బుర్ర నర్సింహ, పంజాల రమేశ్, బంతిని నగేష్, బుగ్గ శ్రీశైలం, సాయి తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం వైఎస్‌ఆర్‌సీపీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతిలు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అదేవిధంగా వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, టీటీడీ లోకల్ అడ్వైజరీ సభ్యులు వడ్లోజు వెంకటేష్ ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు.

తుర్కపల్లి: పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతిఅయోధ్యరెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్, మోతీరాంతండా సర్పంచ్ బిచ్చునాయక్, ముల్కలపల్లి ఎంపీటీసీ సభ్యులు ప్రతిభరాజేశ్ నాయక్, సేవాదళ్ అధ్యక్షుడు తలారి అశోక్, నాయకులు కోట సురేష్, జహంగీర్, సతీస్, శ్రీనివాస్, రమేశ్‌నాయక్, జయేందర్‌నాయక్, మహేశ్‌నాయక్ పాల్గొన్నారు.


మోత్కూరు: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


బీబీనగర్: గూడూరు వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


ఆలేరురూరల్: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


ఆత్మకూరు(ఎం)లో..


బొమ్మలరామారం: బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న సుర్వి వెంకటేష్ గౌడ్


యాదగిరిగుట్ట: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


సంస్థాన్ నారాయణపురంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు


రామన్నపేట: వెల్లంకిలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి


కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న జనగాం ఉపేందర్‌రెడ్డి

ఆలేరురూరల్: మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో మదర్ ఫౌండేషన్ చైర్మన్ బొజ్జ సంధ్యారెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి మాట్లాడారు. స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవడానికి ఇలాంటి శిక్షణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కొల్లూరు సర్పంచ్ కోటగిరి జయమ్మ, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ నగేష్, ఓబీసీ కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం, సాగర్‌రెడ్డి, ఉప్పలయ్య, ఎంపీ ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

'అమృత వాటిక'లో భాగస్వాములు కావాలి


ఆలయంలో పూజలు చేస్తున్న పీవీ శ్యాంసుందర్‌రావు

భువనగిరి : అమరవీరుల సంస్మరణార్థం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న అమృతవాటిక నిర్మాణం కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి మట్టి సేకరిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం బీజేపీ భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి పూల మొక్కలు, మట్టి సేకరించారు. పీవీ శ్యామసుందర్ రావు మాట్లాడుతూ.. దేశంకోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలకు గుర్తుగా కేంద్రం ఢిల్లీలో అమృత వాటిక పేరుతో భారీ స్థూపాన్ని నిర్మిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, అసెంబ్లీ ఇన్‌చార్జ్ చిక్క కృష్ణ, జిల్లా కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, మొగులయ్య, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, సీఎస్ రెడ్డి, ఉపేందర్, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, జనగాం కవిత, విజయ్, నల్లమాస సుమ, సుర్వి లావణ్య, పట్నం కపిల్, శ్రీశైలం, ఉడుత భాస్కర్, వైజయంతి, సంతోష్, కిట్టు, కోటేష్, రమేష్, రాజు, శంకర్ పాల్గొన్నారు.

ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


ఆత్మకూరు(ఎం): ఓటు హక్కు నమోదు శిబిరాన్ని పరిశీలిస్తున్న వీరారెడ్డి

ఆత్మకూరు(ఎం): 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ప్రత్యేక ఓటు హక్కు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి కోరారు. శనివారం ఆత్మకూరు మండలంలోని పల్లెర్లలో నిర్వహించిన ప్రత్యేక ఓటు హక్కు నమోదు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. తహసీల్దార్ ఆడెపు అండాలు, ఆర్‌ఐ చిప్పలపెల్లి యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ పాండు ఉన్నారు.

వలిగొండలో..

భువనగిరి (వలిగొండ): వలిగొండ మండలంలోని దుప్పెల్లి, నర్సాపురంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను అదనపు కలెక్టర్ వీరారెడ్డి శనివారం పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, బూత్ స్థాయి అధికారులు ఉన్నారు.

ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

ఆలేరురూరల్: ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్ లెవల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవచూపాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శనివారం ఆలేరు మున్సిపల్ పరిధిలోని 182 నంబర్ పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, నాయబ్ తహసీల్దార్ ప్రణయ్‌కుమార్, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

జాబితాను సమగ్రంగా రూపొందించాలి

బీబీనగర్: ఓటర్ల జాబితాను సమగ్రంగా రూపొందించేలా బీఎల్‌ఓలు బాధ్యతాయుతంగా పని చేయాలని ఆర్డీఓ అమరేందర్ అన్నారు. బీబీనగర్, రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామాల్లోని బీఎల్‌ఓలు చేపట్టిన ఓటర్ జాబితా ప్రత్యేక శిబిరాలను శనివారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీధర్, ఆర్‌ఐ వెంకటరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి: అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీ, యువకులు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వీరాబాయి కోరారు. శనివారం భూదాన్‌పోచంపల్లి మండల వ్యాప్తంగా 50 పోలింగ్ బూత్‌లలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆమె పరిశీలించారు. ఓటరు నమోదు, సవరణలకు ఈ నెల 19 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

రామన్నపేట: పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. శనివారం రామన్నపేటలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వనం ఉపేందర్, కూరెళ్ల నర్సింహాచారి, నాగటి ఉపేందర్, పబ్బతి లింగయ్య, ఎండీ రశీద్, మేడి గణేష్, వేముల సైదులు, తొల్పునూరి శ్రీనివాస్, ఆవనగంటి నాగేష్, రవీందర్, గుండాల భిక్షం, కన్నెబోయిన యాదయ్య, గట్టు నర్సింహ, భిక్షం పాల్గొన్నారు.

ధరలు అదుపుచేయడంలో విఫలం

భువనగిరి (వలిగొండ): నిత్యావసర సరుకుల ధరలను అదుపుచేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య ఆరోపించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం వలిగొండ మండలంలోని గోకారం, మొగిలిపాక, వెల్వర్తి, కేర్చుపెల్లి, సుంకిశాల గ్రామాల్లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సిర్పంగి స్వామి, తుర్కపెల్లి సురేందర్, మొగిలిపాక గోపాల్, కాల్కూరి రామచంద్రం, కందాడి సత్తిరెడ్డి, కొండే కిష్టయ్య, కవిడే సురేష్, వెంకట్ రెడ్డి, సత్యరాములు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి వినతి

గుండాల: ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వినీత్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచారని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు ఎండీ ఖలీల్, మాజీ ఉపసర్పంచ్ పోతరబోయిన అంజయ్య, బాలయ్య, సుదర్శన్, యాకయ్య, శ్రీశైలం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రం

భూదాన్‌పోచంపల్లి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు కోట రాంచంద్రారెడ్డి ఆరోపించారు. శనివారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని కనుముకుల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మంచాల మధు, పాండురంగారెడ్డి, జంగారెడ్డి, జనార్దన్‌రెడ్డి, భిక్షపతి, బుచ్చిరెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ప్రతి హామీని నెరవేరుస్తాం


డ్రెయినేజీ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

చౌటుప్పల్: ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీల్లో సీసీరోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ సుర్కంటి నవీన్‌రెడ్డి, కౌన్సిలర్ ఎండీ బాబాషరీఫ్, నాయకులు కానుగు బాలరాజు, గుండెబోయిన వెంకటేష్, భీమిడి రాంరెడ్డి, బొడిగె బాలకృష్ణ, వెంకటేష్, రామచంద్రం తదితరులున్నారు.

కంఠమహేశ్వర స్వామి బోనాలు


బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి బోనాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కానుగు కవిత బాలరాజ్ గౌడ్, ఉపసర్పంచ్ రేపాక స్వామి, గౌడ సంఘం అధ్యక్షుడు కానుగు భిక్షం గౌడ్, కానుగు బొట్టు రాజు, భాస్కర్, లక్ష్మణ్, రాజీవ్ గౌడ్, తాటిపాముల అశోక్, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి


● ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి


సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి: సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని 11వ వార్డు పరిధిలో గల బొమ్మాయిపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో 11వ వార్డులో ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. త్వరలో బస్వాపురం రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా 23వ వార్డులో జరుగుతున్న మారెమ్మ, మైసమ్మ తల్లి ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం సూరేపల్లిలో జరుగుతున్న ముత్యాలమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్నారు.

పేదల ఆత్మస్థైర్యాన్ని పెంచిన ఘనత కేసీఆర్‌దే

● ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


ఇస్కిళ్లలో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రామన్నపేట: సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా పేద కుటుంబాల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం రామన్నపేట మండలంలోని ఇస్కిళ్ల గ్రామంలో రూ.10లక్షలతో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో 80మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, 33మందికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లలో నియోజకవర్గంలోని పేదల వైద్యఖర్చుల కోసం రూ.24కోట్ల ఆర్థికసాయం మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, సీడీపీఓ శాగంటి శైలజ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మాధవరెడ్డి పాల్గొన్నారు.

పనుల పరిశీలన

రామన్నపేటలో రూ 8.50కోట్లతో జరుగుతున్న చిట్యాల–భువనగిరిరోడ్డు విస్తరణ పనులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ, అసంపూర్తిగా ఉన్న అదనపు గదుల పూర్తికి రూ.20లక్షలతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆయనవెంట ప్రిన్సిపాల్ సంజీవ, బీఆర్‌ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పోతరాజు సాయి, పోచబోయిన మల్లేశం, నీల దయాకర్, బందెల రాములు, జాడ సంతోష్ తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

→ మెగా డీఎస్సీ ప్రకటించాలి

భువనగిరి (వలిగొండ) : రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం వలిగొండ మండల కేంద్రంలో నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, వెలిమినేటి సురేష్, పలుసం సతీష్, రేఖల మోహన్, శ్రీశైలం, బొల్లేపల్లి వినయ్, శ్యామల సాయి, సాయి, దుర్గ ప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.

→ ఆశయ సాధనకు కృషిచేయాలి

రామన్నపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్‌కుమార్ కోరారు. శనివారం రామన్నపేట మండలంలోని జనంపల్లి అమృతవనంలో డివిజన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీహెచ్ సూర్య నారాయణ, కార్యదర్శిగా ముత్యాల భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బోదుగుల జంగయ్య, అదనపు కార్యదర్శిగా కరంతోతు నర్సింహ, కోశాధికారిగా మచ్చ లింగం, మహిళా కార్యదర్శిగా కట్ట క్రిష్ణవేణిలను ఎన్నుకున్నారు.

→ స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

మోత్కూరు: మున్సిపల్ కేంద్రానికి చెందిన ముక్కర్ల మంజుల (32) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఆమెతోపాటు చదివిన 1998–99 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌తోపాటు, పాఠశాల కరస్పాండెంట్ మహేందర్ ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.29 వేల ఆర్థిక సాయం అందజేశారు.

→ ఆర్థికసాయం అందజేత

మోత్కూరు: మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో కొత్తపల్లి ప్రశాంత్ ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను 2008–2009 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన అతని స్నేహితులు శనివారం గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. రూ.10,600 ఆర్థికసాయాన్ని ప్రశాంత్ తల్లిదండ్రులకు అందజేశారు.

→ ఏటికాల్వపై కల్వర్టు నిర్మించాలి

రామన్నపేట: మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో శ్మశానవాటికకు వెళ్లేదారిలో ఏటికాల్వపై కల్వర్టు నిర్మించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఎండీ రశీద్ కోరారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు కాలువ నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి గోగు లింగస్వామి, కొమ్ము అంజయ్య, తాడూరి కృష్ణ, బొడిగె మల్లయ్య, బొడిగె వెంకటేష్ పాల్గొన్నారు.

→ నిరుద్యోగులతో ప్రభుత్వాలు చెలగాటం

భువనగిరి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. శనివారం భువనగిరి మండలంలోని అనాజీపురం, చీమలకొండూరు, ముస్త్యాలపల్లి గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కార్యదర్శి వర్గ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.